ఘనంగా సోనియాగాంధీ జన్మదినం

చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఏఐసీసీ నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఆపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, ధారోజు జానకి రాములు, నంద్యాల రమేష్‌రెడ్డి, ధరావతు పాండు నాయక్, ఎండీ. జాఫర్, ఎండీ మునిర్‌ఖాన్, లింగారెడ్డి, నర్సిరెడ్డి, దేవులా, అనిల్, సంజీవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దేవత సోనియాగాంధీ

నూతనకల్ : తెలంగాణ దేవత సోనియాగాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడారు. సోనియాగాంధీ భారతదేశ రాజకీయాల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, డీసీసీ కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళవెంకటయ్య, నాగం జయసుధ, పసుల అశోక్, జాకీర్‌హుస్సేన్, విఠల్‌రెడ్డి, దేవిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ కె.అవిలయ్య, సర్పంచ్‌లు జాల నర్సయ్య, రమావత్ పీరమ్మ, జీడి వీరస్వామి, బీముడు, నాయకులు దండా వీరారెడ్డి, రమావత్ శేఖర్, పూల్‌సింగ్, అమీనుద్దీన్, గంట జయంత్, డి.మధు, యాకూబ్, సురేష్, వేముల ఉపేందర్, లింగయ్య, మహేష్, నవీన్, కర్ణాకర్, నర్సింహ, ఉప్పలయ్య, లింగయ్య, శ్రీను, ఉపేందర్, రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో..

మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వేములకొండ ఉప్పలయ్య, సర్పంచ్ పాలెల్లి సురేష్, మాజీ సర్పంచ్ జీడి వీరస్వామి, బీరవోలు వాసుదేవరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గుడిపెల్లి వెంకట్‌రెడ్డి, కాటమయ్య, శేఖర్‌రెడ్డి, బాలరాజు, జానయ్య, వెంకట్, సైదులు, అయోధ్య, నాగేశ్వర్‌రావు, నాగేందర్, వెంకన్న, వీరారెడ్డి, రామారావు, లింగయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపల్ కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పాలకుర్తి రాజయ్య, రాపాక సోమేష్, సుంకరి జనార్దన్, జమ్మిలాల్, కృష్ణారెడ్డి, బత్తుల శ్రీను, వీరేష్, అంబేద్కర్, రాముగౌడ్, రవీందర్‌రెడ్డి, అబ్బాస్, యాదగిరి, రఘునందన్‌రెడ్డి, కిష్టునాయక్, సోమనర్సయ్య, పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఆపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారం ఎక్స్‌రోడ్డులో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజలు అధికారం ఇచ్చి రుణం తీర్చుకున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్యయాదవ్, కన్నెబోయిన వెంకటభిక్షం, మంగదుడ్ల దశరథ, ఎలకంటి సోమన్న, కడారి సోమయ్య, పాశం యాదవరెడ్డి, బయ్యం వెంకన్న, అశోక్‌రెడ్డి, రాంమూర్తి, ఎంపీటీసీ నరేష్, వడ్లకొండ వెంకన్న, శివకుమార్, బుక్క శ్రీనివాస్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తండు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. 60ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన ఘనత ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో బెంజారపు రమేష్‌గౌడ్, గుంటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నాని కోటేశ్వర్‌రావులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రపంచ దేశాల్లోనే అత్యంత శక్తివంతురాలైన మహిళగా స్థానం సంపాదించిన సోనియాగాంధీ భారతదేశ రాజకీయాల్లో మహోన్నత వ్యక్తిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పవన్, బెల్లంకొండ శ్రీరాములు, అడ్డి కేశవులు, భూక్య సందీప్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, నకిరేకంటి వెంకన్న, దుబ్బా, రమేష్, శ్రీను, లక్ష్మణ్‌బాబు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా మండల పరిధిలోని మామిండ్లమడవ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నూకల జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో సోనియగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, కృష్ణమూర్తి, తీకుల సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.



పెన్‌పహాడ్ : కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు



భానుపురి(సూర్యాపేట) : కేక్ కట్ చేస్తున్న తండు శ్రీనివాస్‌యాదవ్



తిరుమలగిరిలో సోనియా జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు



నూతనకల్ : సోనియా జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు



చివ్వెంల(సూర్యాపేట) : మండల కేంద్రంలో ..



మద్దిరాల : సోనియా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



అర్వపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



నాగారం : పస్తాలలో ..

క్లుప్తంగా

మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానిస్తున్న నాయకులు

సూర్యాపేట : పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సీతక్కను జిల్లాకు చెందిన పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. తమ శాఖ బాధ్యతలను సీతక్క తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కలిసిన వారిలో టీపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి. విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నవీన్ తదితరులు ఉన్నారు.

సూర్యక్షేత్రాన్ని సందర్శించిన మాలధారులు



సూర్యభగవానుడి విగ్రహం వద్ద మాలధారులు

అర్వపల్లి : మండలంలోని తిమ్మాపురంలో గల అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రాన్ని శనివారం వివిధ ప్రాంతాలకు చెందిన హనుమాన్ మాలధారులు, అయ్యప్ప మాలధారులు సందర్శించారు. ఈ సందర్భంగా స్వాములు క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేసి క్షేత్ర ఆవరణలో తిరిగి క్షేత్ర విశిష్టతను తెలుసుకున్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు మెంబర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, బొల్లం మల్లయ్య, చామకూరి సంతోష్, బొల్లం గంగరాజు, ఆవుల శేఖర్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్తీక వనసమారాధన

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట స్టేజి సమీపంలో గల శ్రీ సంతోషి రూపాదేవి ఉద్యానవన క్షేత్రంలో నేడు (ఆదివారం) 21వ కార్తీక వన సమారాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు శ్రీ సంతోషి రూపాదేవి ట్రస్టు సభ్యులు, ప్రోగ్రాం కన్వీనర్లు కొత్త మల్లికార్జున్, గోపారపు రాజు, భువనగిరి విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పీఠపూజ, లింగాభిషేకం, గోపూజ, గంగానది దీపోత్సవం, 108 శివలింగాలతో మహన్యాస ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించినట్లు వారు వెల్లడించారు. అదేవిధంగా సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఆర్వీ సూపర్‌స్పెషాలిటీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే ఉచిత వైద్యశిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆస్పత్రి వైద్యాధికారులు బెల్లంకొండ ప్రియాంక, అలుక ప్రేమ్‌కుమార్‌గౌడ్ శనివారం తెలిపారు. ఈ వైద్యశిబిరంలో రక్త పరీక్షలు, ఈసీజీ వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.

వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి



సెమినార్‌లో వ్యక్తిత్వ వికాస నిపుణుడు అభిషేక్ సన్నధి, విద్యార్థులు

చిలుకూరు : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు అభిషేక్ సన్నధి సూచించారు. శనివారం మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి భావి భారత ఇంజనీర్లుగా తయారు కావాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అమరవరం లిఫ్ట్ పైపులకు లీకుల గుర్తింపు

హుజూర్‌నగర్ రూరల్ : నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అమరవరం లిఫ్ట్ పైపులకు ఉన్న లీకులను శనివారం స్థానిక కాంగ్రెస్ నాయకులు గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లిఫ్ట్ పైపులకు ఆరు చోట్ల లీకులు ఉన్నట్లు గుర్తించామన్నారు. అధికారులు వాటికి మరమ్మతులు చేయించి పొలాలకు నీరు అందించాలని కోరారు. కార్యక్రమంలో వీరనాగిరెడ్డి, వెంకటరెడ్డి ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నూతనకల్ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు నేడు (ఆదివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ లైన్‌ఇన్‌స్పెక్టర్ తొట్ల వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు, తీగలకు తగిలే చెట్ల కొమ్మల తొలగింపులో పనుల నేపథ్యంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు ఇవ్వాలి

భానుపురి (సూర్యాపేట) : లింగభేదం లేకుండా విద్యార్థులందరికీ ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలని పీడీఎస్‌యూ సూర్యాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పుల్లూరి సింహాద్రి, పిడమర్తి భరత్ మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అహంకారం, నియంతృత్వం తారస్థాయి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల ప్రజల సమస్యలను గాలికి వదిలేయడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా విద్యార్థులందరికీ ఉచితంగా బస్‌పాస్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రహీం, మహేష్, నవీన్, గోపి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

భానుపురి (సూర్యాపేట) : యువతకు ఉద్యోగాలు రావాలన్నా, మహిళలకు సంక్షేమ పథకాలు అందాలన్నా కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాహుల్‌గాంధీ జన జాగృతి సేన జిల్లా అధ్యక్షుడు కంటు రామకృష్ణ, ఆల్‌ఇండియా ప్రెసిడెంట్ ఇటికల చంద్రశేఖర్ అన్నారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇచ్చినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ శనివారం రాహుల్‌గాంధీ జన జాగృతి సేన ఆధ్వర్యంలో సూర్యాపేటలో పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమంలో తేజవత్ వెంకన్ననాయక్, నజిముద్దిన్, మల్సూరు, వెంకన్న, సైదులు, అంజి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి పథకం ప్రారంభం

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా శనివారం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సూర్యాపేట-జనగామ మధ్య నడిచే బస్సుల్లో మధ్యాహ్నం రెండు గంటల తర్వాత మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. దీంతో బస్సులు మహిళలతో నిండిపోయాయి. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ఉద్యమంలో నమోదైన కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయడం పట్ల తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు శనివారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసులు నమోదై జైళ్లకు వెళ్లారని, తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయడం చారిత్రాత్మక విషయమని కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎర్రగొల్ల లింగన్న, ఉపేందర్, యాదగిరి, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపులు సీజ్

మద్దిరాల : మండల పరిధిలోని ముకుందాపురం, జి.కొత్తపల్లి గ్రామాల్లో అక్రమంగా ఇసుకను డంప్ చేశారనే విశ్వసనీయ సమాచారం మేరకు మండల రెవెన్యూ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహించి శనివారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వహీద్ మాట్లాడుతూ.. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలించినా, డంప్‌లు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా ఆలయ పరిసరాలు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దేవాలయం ఆవరణలోని నల్లాలు లీకేజై నీళ్లు వృథాగా పోతున్నాయి. చేతిపంపు, నల్లాల వెంట ప్లాట్‌పాం వద్ద నాచు పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. అలాగే దేవాలయం ఎదుట ఉన్న ధ్వజస్తంభం సమీపంలో మద్యం ప్రియులు మద్యం సేవించి సీసాలు, బాటిళ్లు అక్కడే వదిలేస్తున్నారు. దేవాలయ ఆవరణలో మద్యం సేవించడం నేరమని దేవాదాయ కమిటీ, దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపంచాయతీవారు అనేక మార్లు హెచ్చరించినా ఆకతాయిల తీరు మారడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఆలయ ఆవరణలో మద్యం సేవించే వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



దేవాలయం ఎదుట ధ్వజస్తంభం సమీపంలో పడిఉన్న మద్యం సీసా, గ్లాసులు



నల్లాల నుంచి లీకవుతున్న నీరు



చేతిపంపు వద్ద చేరిన మురుగు

హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు

నూతనకల్ : మండల పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న దాచేపల్లి అరవింద్‌పై జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు. హెడ్‌కానిస్టేబుల్ అరవింద్ స్వగ్రామం పెన్‌పహాడ్ మండలంలోని లింగాల. అరవింద్ స్వగ్రామ సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అవమానపరుస్తూ పోస్టులు పెట్టాడని గ్రామస్తులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన ఎస్పీ విచారణ చేపట్టి జిల్లా పోలీసు కార్యాలయానికి అటాచ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై ఎస్ఐ నరేష్‌ను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా కేంద్రానికి అటాచ్ చేసినట్లు తెలిపారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.399లకు రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కరివిరాల బ్రాంచ్ పోస్టు మాస్టర్ షేక్.కౌసర్ కోరారు. శనివారం మండలంలోని చెన్నకేశ్వాపురంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 18 సంవత్సరాల నుంచి 65 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్‌మ్యాన్ వీరబాబు, సీఎస్సీ కోఆర్డినేటర్ మేకల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.